# కాంగ్రెస్ కడుపు మంట

- సాగుకు 3 గంటల కరెంట్ చాలంటూ ప్రకటనలు
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అహంకారపు మాటలు
- ఎన్నికల వేళ రైతులను కించపర్చేలా వ్యాఖ్యలు
- మాటలపై రైతుల్లో కట్టలుతెంచుకున్న ఆగ్రహం
- 10హెచ్‌పీ బోరు మోటర్లు బిగిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయంటున్న సన్న, చిన్నకారు కర్షకులు
- విద్యుత్ కష్టాలు తెచ్చేందుకే అంటూ నిలదీత
- తిప్పికొట్టాలంటున్న కర్ణాటక రాష్ట్ర రైతులు
- కాంగ్రెస్ పాలనొస్తే ఘోస తప్పదని హెచ్చరిక



ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## రైతులకు చాలా నష్టం

మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులు తీవ్రంగా నష్టపోత రు. మూడు గంటల్లో ఎకరం భూమి ఎట్లా తడుస్తది. ఎకరం భూమిని తడపా లంటే కనీసం 5 హెచ్‌పీ మోట ర్‌తో 5 గంటలకుపైగా పడుతుంది. మూడు గంటల కరెం ట్ ఇస్తే ఒకే టైంలో రైతులు మోటర్లు స్టార్ట్ చేస్తే ట్రాన్స్ ఫార్మర్లపై భారం పడుతుంది. అక్కడి నుంచి సబ్‌స్టేషన్లు, గ్రిడ్‌పై భారం పడి పేలిపోయే ప్రమాదం ఉంది. 24 ఏళ్లుగా మోటర్ మెకానిక్‌గా పని చేస్తున్నాను. సమైక్య రాష్ట్రంలో కరెంట్ కష్టాలతో అధికంగా మో టర్లు కాలిపోయేవి. నెలకు దాదాపు 20 నుంచి 25 వరకు మరమ్మతులు చేసే బోన్ని.. తెలంగాణలో 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తుండటంతో నెలకు కనీసం 4 మోటర్లు మరమ్మతులు చేస్తున్నాం. అవి కూడా కరెంట్ తీగలు, చెట్ల కొమ్మల కారణంగా కాలిపోతున్నయ్. మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులు పంటలు పండించుకోలేరు. పంటలు పండిపోయి. చేతికందక నష్టాల బారిన పడే ప్రమాదం కూడా ఉంది.

- ఈరన్న, మోటర్ మెకానిక్, అయిజ, జోగులాంబ గద్వాల జిల్లా



## మూడు గంటల కరెంట్ సరిపోదు..

కాంగ్రెసోళ్లు మూడుగంటల కరెంటిస్తే పంటలు పండించేందుకు సరిపోదు. నాకున్న భూమిలో వివిధ రకాల పంటలు పండిస్తాను. ఒక్కో పంటకు ఒక్కోసారి నీళ్లు పారిస్తాను. పొద్దున్న ఇస్తరో రాత్రి ఇస్తరో కాంగ్రెసోళ్లు చెప్తరు. మూడుగంటల కరెంటిస్తే రైతులు ఒకేసారి మోటర్లు స్టార్ట్ చేస్తే కాలిపోతం. వాటిని బాగు చేసుకోవడానికి సమయం, డబ్బు వృథా.. అంతలోపు పంటలు ఎండి పోతయి. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి పాలకులు కరెంట్ సరిగ్గా ఇయ్యక పంటలు ఎండిపోయేవి. ఆరుగాలం వ్యవసాయం చేసి పంటలు సాగు చేసినా చేతికొచ్చే వేళ పంటలు ఎండి చేతికందక నష్టపోయాం. 10 హెచ్‌పీ మోటర్లు బిగించాలంటే బోర్లల్లో నీళ్లు ఫుల్‌గా ఉండాలి. అప్పుడే మోటర్లు బాగా పని చేస్తాయి. సీఎం కేసీఆర్ సార్ ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో ఎప్పుడు అవసరమైతే అప్పుడు మోటర్లను ఆన్ చేసి నీళ్లు పారిస్తున్నాం. పంటలు బాగా పండుతున్నయి. 30 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నాను కానీ ఈ పదేండ్లలో కరెంట్ కష్టాలను చూసి ఎరగలే. మూడు గంటల కరెంటిచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మొదటికే మోసం వస్తుంది. 10 హెచ్‌పీ మోటర్ బిగించనిక్కె ఖర్చు పెరుగుతది. ఆ ఖర్చు ఎవరు భరిస్తరు? ఆ మోటర్లు బిగిస్తే బోర్లు ఎండిపోయి, మోటర్లు కాలిపోయి పంటలు ఎండగట్టుకోవాల్సి వస్తది.

- నాగేంద్రం, రైతు, ఉప్పల, అయిజ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా

## ఒక్క మడి కూడా తడవదు..



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ చాలు అని చెప్పడం విడ్డూరంగా ఉంది. మూడుగంటల కరెంట్ ఇస్తే ఒక్క మడి కూడా తడవదు. నేను ఐదెకరాల భూమి కౌలుకు తీసుకుని సాగు చేస్తు న్నా. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుండటంతో మోటా ర్ద ద్వారా పంటలు బాగా పండిస్తున్నా. కాంగ్రెసోళ్ల మాటలతో మళ్లీ పాత రోజులే వస్తయని భయమేస్తుంది. అప్పట్లో రాత్రి పూట కరెంట్‌తో పొలాలకు వెళ్లాల్సి వచ్చేది. ఆ కష్టాలు అనుభవించాం. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కరెంట్ కష్టాలు లేకుండా సాఫీగా సాగు చేసుకుంటున్నం. కరెంట్ కష్టాలు తెచ్చే పార్టీలను మేం నమ్మం.

- చంద్రన్న, రైతు, ఉత్తనూర్, అయిజ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా

## వాళ్లు కరెంటు ఇవ్వలేరు..



కాంగ్రెసోళ్లు కరెంటు సక్కగిస్తే ఎన్టీఆర్ పార్టీ పెట్టేవాడే కాదు. ఆ పార్టీ వాళ్లు ఆడింది ఆట.. పాడింది పాటలాగా పాలన చేసిండ్రు. వాళ్లకు ముకుతాడు వేసింది ఎన్టీఆర్.. ఆ తరువాత మన కేసీఆర్ సారే. యాభైఏండ్ల పాలనలో చేయనోళ్లు ఇప్పుడు చేస్తమని చెబుతున్నరు. ప్రజలు వాళ్ల మాటలు నమ్మడం లేదు. ముఖ్యంగా రైతులు కేసీఆర్ సార్ నాయకత్వాన్నే నమ్ముతరు. గాపక్కన కర్ణాటకలో కాంగ్రెస్ గెలిసింది.. గాడ సక్కగ కరెంటు ఇవ్వనోళ్లు తెలంగాణలో గెలిస్తే ఇస్తామని చెబితే ఎవ్వడూ నమ్మడు. రైతులకు నీళ్లు, కరెంటు, పెట్టుబడికి సాయం కేసీఆర్ సారే ఇచ్చిండు. అన్నం పెట్టినోడిని విడిచి పెట్టి సున్నం పెట్టేవాడి మాటలు నమ్మం సార్. రైతు రాజ్యంగా వుంది మన కేసీఆర్ పాలన. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు బాగున్నాయి.

-గోకారి, బుడమొర్సు



## రైతుల పాలిట రాక్షసుడు రేవంత్‌రెడ్డి..

రైతుల పాలిట రాక్షసుడు రేవంత్‌రెడ్డి. వ్యవసాయంపై అవగాహన ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడరు. సాగుకు మూడుగంటల కరెంటు సరిపోతుందని చెబుతూ రైతులను మోసం చేయాలని చూస్తున్నరు. 10హెచ్‌పీ మోటర్లు ప్రస్తుతం ఎక్కడ వాడుతలేరు. ఎక్కువ మంది రైతులు 5హెచ్‌పీ మోటర్లు వాడుతున్నారు. మూడుగంటల కరెంటుకు 10హెచ్‌పీ మోటర్ వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం ఖాయం. నాకు మూడెకరాల తరిపొలం ఉంది. రెండు పంటలూ వరి వేస్తాను. 5హెచ్‌పీ మోటర్ ఉంది. కాంగ్రెసోళ్ల మాటలు వ్యవసాయ రంగానికి, రైతులకు మేలు చేసేలా లేవు. ఎన్నికల్లో మరోసారి రైతు వ్యతిరేక పార్టీని (కాంగ్రెస్)బొందపెడ్తం.

-కుర్వ నాగేశ్, జమ్మిచేడు

## సాగుకు కాంగ్రెసోళ్లకు అవగాహన లేదు..



రైతులకు మూడు గంటల కరెంట్ చాలని, 10 హార్స్‌పవర్ మోటర్లు వినియోగించాలని కాంగ్రెసోళ్లు చెప్పడం విడ్డూరంగా ఉంది. ఈ ప్రాంతంలో 10హెచ్‌పీ మోటర్లు ఎవ్వరూ వాడరు. బోర్ల నుంచి ఊరే నీరు 5హెచ్‌పీ మోటర్లకే సరిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఎందుకు 10హెచ్‌పీ మోటర్లు వినియోగిస్తరు? కాల్వ, రిజర్వాయర్ల నుంచి నీటిని తోడడానికి మాత్రమే 10 హెచ్‌పీ మోటర్లు వాడుతరు. ఆ మోటర్ కొనుగోలు ధర కూడా ఎక్కువే. పైర్ల సాగుకు 5హెచ్‌పీ మోటర్లే సరిపోతున్నప్పుడు ఇబ్బందులు తెచ్చే 10 హెచ్‌పీ మోటర్లు ఎందుకు వాడాలి? కాంగ్రెసోళ్లు మాట్లాడడం చూస్తుంటే వారికి వ్యవసాయంపై ఎలాంటి అవగాహన లేదనిపిస్తోంది.

- జుబేర్, వర్క్‌షాపు నిర్వాహకుడు, గట్టు



## కటిక చీకట్లు షురూ అయితయ్..

తెలంగాణ వచ్చినంక కరెంట్ కష్టాలు తప్పినయ్. సాగుకు 24 గంటలు ఉచితంగా కరెంట్ అందుతున్నది. సీఎం కేసీఆర్ సార్ రైతుబంధు, రుణమాఫీ చేస్తుండు. దురదృష్టవశాత్తు రైతు మరణిస్తే రూ.5లక్షల బీమా కూడా ఇస్తున్నరు. కాంగ్రెసోళ్లు పంటల సాగుకు 3 గంటల కరెంట్ సరిపోతుందని చెబితే మళ్లీ కష్టాలు షురూ అయినట్లే. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే లక్ష వరకు ఖర్చయితది. ఆ ఖర్చు ఎవరు భరిస్తరు? బీఆర్ఎస్ సర్కారు రైతుల కష్టాలను కడతేర్చుతున్నది. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 3గంటల కరెంట్ ఇస్తే పంటలు పండించడం గగనమే. వాళ్లను నమ్మేందుకు మేం తిక్కోళ్లమేం కాదు. మా బతుకులను బాగు చేసేటోళ్లకే మేం అండగా ఉంటాం.

-చిన్న గోవిందు, రైతు, ఉత్తనూర్, అయిజ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా

## మూడు గంటల కరెంట్ సరిపోదు..



రైతులకు మూడుగంటల కరెంటు దేనికీ సరిపోదు. ఏ అవగాహనతో కాంగ్రెస్ పార్టీ ఈవిధంగా చెబుతుందో అర్థం కావడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంటుతో రైతు నిబ్బరంగా పొలాలకు నీరు పారించుకుంటూ రాత్రి వరకు ఇంటికి చేరుకుంటున్నడు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవు. విద్యుత్ ప్రమాదాలు జరగడం మళ్లీ షురూ అయితది. ఏ రైతుకు కూడా 10హెచ్‌పీ మోటర్ అవసరం లేదు. ఈ ప్రాంతంలో ప్రతిరైతు 3నుంచి 5 హెచ్‌పీ మోటర్లనే వాడుతున్నరు. కాంగ్రెస్ 10హెచ్‌పీ మోటర్లును తెరపైకి తేవడం వారి అవివేకానికి నిదర్శనం. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవు.

- తంగలగడ్డ వెంకటేశ్, గట్టు